

పటాన్‌చెరు : మైనార్టీ మహిళా నాయకులను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



రామచంద్రాపురం : కాకతీయనగర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, పక్కన ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ భూపాల్‌రెడ్డి

# అభివృద్ధి చేసే బీఆర్‌ఎస్‌ని దీవించండి

- ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు బృందం, నవంబర్16 : అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం పాటుపడే బీఆర్‌ఎస్‌ని ప్రజలు దీవించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కోరారు. ఆర్సీపురం డివిజన్‌లోని కాకతీయనగర్, జ్యోతినగర్‌కాలనీల్లో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, కార్పొరేటర్ పుష్పానగేశ్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయా కాలనీల్లో సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్‌ఎస్‌లో చేరగా, పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కృషి చేశానని తెలిపారు. అమీన్‌పూర్, పటాన్‌చెరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పటాన్‌చెరు మండలం ముత్తంగిలో మైనార్టీ మహిళా నాయకురాలు రోఖియాబేగం, యువ నాయకుడు సల్మాన్, యువకులు, మహిళలతో కలిసి బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డికి మద్దతుగా బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రచార పర్వం జోరుగా కొనసాగుతోంది.



అమీన్‌పూర్ : కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న కౌన్సిలర్ బిజిలి రాజు




రామచంద్రాపురం : ఆర్సీపురంలో దుకాణదారుడిని ఓటు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ పుష్పానగేశ్



బొల్లారం : లక్ష్మినగర్ లో ప్రచారంలో భాగంగా బట్టలు ఇస్త్రీ చేస్తున్న కౌన్సిలర్ చంద్రారెడ్డి



గుమ్మడిదల : అన్నారంలో కారుగుర్తుకు ఓటేయాలని ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



జిన్నారం : దాదిగూడలో కారు గుర్తుకు ఓటేయాలని మహిళను కోరుతున్న జడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, నాయకులు



గుమ్మడిదల : బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన బొంతపల్లి నూతన ఓటర్లు

## మంత్రి సమక్షంలో కాంగ్రెస్ నాయకులు చేరిక

గుమ్మడిదల, నవంబర్ 16 : మండలంలోని 150మంది కాంగ్రెస్‌కు చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. గురువారం పటాన్‌చెరులోని ఇస్నాపూర్‌లో జరిగిన భారీ బహిరంగ సభకు హాజరైన మంత్రి సమక్షంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గుమ్మడిదల మండలానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాసుదేవారెడ్డి, రౌతునరేశ్, నరేశ్‌యాదవ్‌తో పాటు 150 మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కుమార్‌గౌడ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.



గుమ్మడిదల : ఇస్నాపూర్‌లో జరిగిన బీఆర్‌ఎస్ బహిరంగ సభలో పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

## ఘనంగా మహిళా సేవా సమితి వార్షికోత్సవం

బొల్లారం, నవంబర్ 16 : బొల్లారం మున్సిపాలిటీ పరిధికి చెందిన 'మా అంబి మహిళా సేవా సమితి' ఆరో వార్షికోత్సవ వేడుకలను బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి బీఆర్‌ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు సంఘంగా ఏర్పడి గత ఐదు సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా సేవలను అందించడం అభినందనీయం అన్నారు. సంఘం అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం అందిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా మహిళా సేవా సమితి సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నిహారిక, గోపాలమ్మ, కార్మిక నాయకులు వరప్రసాద్‌రెడ్డి, నాయకులు యాదిరెడ్డి, సందీప్, దీప్తిరెడ్డి, రాజ్‌గోపాల్, భాస్కర్, దిననాథ్, రాజారాం, మా అంబి మహిళా సేవా సమితి సభ్యులు, ఆటో యూనియన్ నాయకులు, కాలనీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.



వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడుతున్న కౌన్సిలర్ చంద్రారెడ్డి

## వీరభద్రుడికి లక్షబిల్వార్చన పూజలు

గుమ్మడిదల, నవంబర్ 16 : కార్తికమాసాన్ని పురస్కరించుకొని బొంతపల్లి వీరభద్రస్వామి ఆలయంలో లక్షభిల్వపత్రి అర్చన పూజలను నిర్వహించారు. గురువారం జిల్లాలోని సుప్రసిద్ధశైవక్షేత్రమైన బొంతపల్లి భద్రకాళీ సమేత వీరభద్రస్వామి సన్నిధిలో అర్చకులు కార్తిక పూజలు నిర్వహించి లక్ష బిల్వాలతో ప్రత్యేక పూజలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని, భద్రకాళీఅమ్మవారిని దర్శించుకుని మొక్కులు సమర్పించుకున్నారు. కార్యక్రమంలో ఈవో శశిధర్‌గుప్తా, జూనియర్ అసిస్టెంట్ సోమయ్య, అర్చకబృందం పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల్లో కార్మికులకు ప్రాధాన్యత



ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మద్దతు తెలుపుతున్న కార్మిక సంఘాల నేతలు

పటాన్‌చెరు, నవంబర్ 16 : కోనా ఊపిరితో ఉన్న బీహెచ్‌ఈఎల్ పరిశ్రమకు ఆర్డర్లు ఇచ్చి సీఎం కేసీఆర్ ప్రాణం పోశారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం పటాన్‌చెరు పట్టణంలోని జీఎమ్మార్ కన్వెన్షన్ హాల్‌లో వివిధ కార్మిక సంఘాలు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి ఏకగ్రీవంగా మద్దతు తెలిపాయి. హెచ్‌ఎంఎస్, పీఆర్‌టీయూ, బీఆర్‌టీయూ, ఐఎన్‌టీయూసీ తదితర ట్రేడ్ యూనియన్ల ముఖ్య నాయకులు ఎమ్మెల్యేకు మద్దతు తెలిపారు. కనీస వేతనాల సలహామండలి మాజీ చైర్మన్ రా మ్మోహనరావు సైతం ఎమ్మెల్యేకు తన మద్దతు తెలిపి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ తనకు రాజకీయాలు తెలియవన్నారు. కార్మికులైన, ప్రజలైన సరే తమ సమస్యతో వస్తే దాన్ని ఎలాగైన పరిష్కరించాలని ముందుకు వెళ్తానన్నారు. మినీ ఇండి యా నుంచి మిని వరల్డ్‌లా పటాన్‌చెరు అభివృద్ధి చెందుతున్నదన్నారు. కార్మిక సంక్షేమం సీఎం కేసీఆర్‌తోనే సా ధ్యం అవుతుందన్నారు. బీహెచ్‌ఈఎల్ పరిశ్రమను కాపాడిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. కార్మికుల కోసం సూ పర్ స్పెషాలిటి హాస్పిటల్ కూడా నిర్మిస్తున్నామన్నారు. త్వరలో మెట్రో రైలు వస్తుందని మాజీ ఎమ్మెల్యే కే సత్యనారాయణ పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబుయాదవ్, కనీస వేతనాల సలహామండలి మాజీ చైర్మన్ రామ్మోహన్‌రావు, టీవీ రావు, నర్రాభిక్షపతి, వర ప్రసాద్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, బీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి యాదగిరియాదవ్, మాజీ కార్పొరేటర్ శంకర్‌యాదవ్, తొంట అంజయ్యయాదవ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి